# బాలుడి శిల్పం

## portrait of the artist as a child



కందుకూరి రమేష్ బాబు

# బాలుడి శిల్పం

## portrait of the artist as a child

కందుకూరి రమేష్ బాబు

# బాలుడి శిల్పం

portrait of the artist as a child

సామాన్యశాస్త్రం

మూడో పుస్తకం

**బాలుడి శిల్పం** (portrait of the artist as a child)
సామాన్యశాస్త్రం ప్రచురణ–3
నవంబర్, 2005
సంపాదక సహకారం : కాసుల ప్రతాపరెడ్డి, సుమబాల
డి.టి.పి. & టైప్ సెట్టింగ్ : చింతకుంట సల్వారెడ్డి

ప్రతులు : 1000
చేయూత : దైద సుదర్శన్, ఇంజనీర్, హైదరాబాద్.,
రవి & రవి మెన్స్ వేర్, అమీర్‌పేట్, హైదరాబాద్.

వెల : వ్యక్తుల కోసం రూ. 10/–
సంస్థలు, కార్యాలయాలు, లైబ్రరీలకి రూ. 50/–
విదేశాలకి : $10

పుస్తకాలు అన్ని ప్రధాన పుస్తక కేంద్రాల్లో లభిస్తాయి.
ముద్రణ : కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్, విద్యానగర్, హైదరాబాద్.

సన్నగా, పొడవుగా, చామన ఛాయ రంగు, ఒకపాటి జుంపాలతో కనిపించే విగ్రహం చిత్రది.

అతడు పేరుకు చిత్ర.

పనిరీత్యా చిత్రకారుడు, శిల్పి కూడా.

కానీ ఆయన బాలకార్మికుడు.

ఎలాగో చెబితే, ఈ పుస్తకం అయింది.

## 1

చిత్ర కంటే ముందు అతడి తండ్రి.

అతడి పేరు నందిపాడు జానయ్య.

## 2

నందిపాడు జానయ్య గొప్ప శిల్పి.

ఆయన ఎంత గొప్ప శిల్పి అంటే ఆయన చేతుల్లో జీవం పోసుకున్న దేవతా శిల్పాలతోపాటు ఆయన్ని కూడా ఊరేగించిన సందర్భాలు ఉన్నాయి.

అదీ ఆయన ఘనత.

ఇప్పుడాయన లేరు. కానీ, ఆయన చిరునవ్వు ఉంది.

నల్లగొండజిల్లాలోని అనేక దేవాలయాల్లో నిశ్చలంగా కనిపించే దేవీదేవతల ప్రతిమల పెదాలమీది చిరునవ్వును చూస్తే అతడు సజీవంగా ఉన్నట్టే అనిపిస్తుంది.

ఆయన కుమారుడి గురించి రాస్తున్నప్పుడు, నందిపాడు జానయ్య గురించి చెప్పడం ఎందుకంటారా?

ఆయన్ని తలుచుకుంటే చిత్రకు గౌరవం.

ఓ మనిషి గురించి రాస్తున్నప్పుడు అతడి తండ్రి తాలూకు ఘనత చెప్పుకోవలసి వస్తే, అది ఆ కొడుకు అదృష్టం కూడా.

## 3

జానయ్యది నల్లగొండజిల్లా మిర్యాలగూడెం మండలం నందిపాడు.

ఊరిపేరే ఇంటిపేరుగా మారిన మనిషతడు.

అతడి కొడుకు చిత్ర.

చిత్ర బహు చక్కని కళాకారుడు. అయితే, ఇతడు కళకు సంబంధించి ఒక్క ముక్కా ఏ విశ్వ విద్యాలయంలోనూ చదవలేదు. అయితేనేం, అతడు ఎదిగాడు. కానీ ఆ క్రమంలో పడ్డ ఇబ్బందులు చాలా.

కళాకారుడిగా దినదిన ప్రవర్ధమానమవడం ఒక ప్రయాస.

## 4

రెండు రూపాయల కూలి కోసం పొద్దస్తమానం దూగోడ పనిలో తలమునకలైన బాలుడు చిత్ర.

అటొక మనిషి, ఇటొక మనిషి, మధ్యలో వెన్ను వంచి దూగోడను అట్నుంచి ఇటు లాగుతాడు. తర్వాత అతడందుకుంటాడు. ఇలా కలపను సున్నితంగా, అద్దంవలే సుతారం చేయడం దూగోడ పని. ఆ పనిలో సున్నితమైన బాల్యం కరిగిపోయిన వైనం చిత్ర జీవితం.

అతడు దూగోడ పడుతుండగా రెక్కలు గుంజేవి. ఎలాగైనా ఈ బాధనుంచి విముక్తం కావాలి. తప్పించుకోవాలి. ఈ పనిభారం నుంచి తప్పించుకోవాలి. అందుకోసం ఓ అల్కటి పని చూసుకోవాలి. ఇదీ చిత్ర ఆలోచన.

తేలికపని కోసం వెదుకులాడిన ఆ బాలుడు చివరాఖరికి చిత్రకళను, శిల్పకళను సొంతం చేసుకోవడం అతడి జీవితంలోని విశేషం. అయితే ఈ ప్రయాణం పొడవునా తండ్రిని తలుచుకుంటూ నడవడం చిత్ర జీవితంలోని మరో అరుదైన అంశం.

మరి నందిపాడు జానయ్య ఎవరు?

ఎలాంటివాడు?

## 5

గొప్ప మాస్టర్స్ జీవితాల్లో కనిపించే లక్షణాలన్నీ నందిపాడు జానయ్య జీవితాన్ని చదివితే కనిపిస్తాయి.

ఆయన గొప్ప శిల్పి.

అతిశయోక్తి అనుకోకుండా ఇది చదవండి. నల్లగొండ జిల్లాలో ఏ గ్రామానికైనా వెళ్లండి, నందిపాడు జానయ్య పేరెత్తండి. ఆయన గురించి గుడిలోని దేవీదేవతలు చెబుతాయని చెబుతారు. అవును మరి, ఆయన మలిచిన ప్రతిమలనే వారు కొలుస్తున్నారు.

అన్నట్టు, ఆయన గురించి చెప్పాలంటే నందుల గురించి కూడా చెప్పాలి.

నందిపాడు జానయ్య అన్నది ఊరి పేరే కాదు, జిల్లాలో నంది ప్రస్తావన వస్తే చాలు, జానయ్య పేరు వస్తుంది.

విశ్వబ్రాహ్మణుల సంప్రదాయం ప్రకారం తమ ఇంట్లో ఎవరైనా మృతి చెందితే నందిని, ఒక శాసనాన్ని కర్మనాటికి తయారు చేయించి వదిలిపెడతారు. వాటి తయారీకి నందిపాడు ప్రసిద్ధి. నందిపాడులో శిల్పులకు కొదువలేదు. కానీ జానయ్యకు వారెవరూ సాటిరారు. అందుకే, నందులంటే నందిపాడు జానయ్యగా పేరు మోశాడు.

## 6

ఇంతకీ ఇతడు శిల్పి మాత్రమేనా?

కాదు, ఆర్ట్ టీచర్ కూడా.

అతడు ఆర్ట్ టీచర్‌గా ఉద్యోగం చేశాడా లేడా అన్నది ముఖ్యం కాదు.

ఆచార్యుడిగా ఉద్యోగమైతే దొరికింది. దాని గురించి మాట్లాడాలి.

అన్నట్టు ఆ ఉద్యోగం కళవల్లే దొరికింది.

కళవల్లే ఆ ఉద్యోగం పోయింది కూడా.

అదే పారడాక్స్.

## 7

నాగార్జున సాగర్ డ్యామ్ నిర్మాణ ప్రారంభోత్సవం. శంకుస్థాపనకు పండిత జవహర్‌లాల్ నెహ్రూ రానే వచ్చారు. ఆయన రాక తెలిసి నందిపాడు జానయ్య స్వహస్తాలతో పాలరాతి బుల్‌డోజర్ ఒకటి తయారు చేశాడు. దాన్ని బహుమతిగా నెహ్రూ చేతుల్లో పెట్టాడు. జానయ్య పనితనానికి అబ్బురపడ్డాడు. అంతే, వేలాది జనం సమక్షంలో నందిపాడు జానయ్యను సత్కరించి, ప్రభుత్వోద్యోగం ఇస్తున్నట్టు ప్రకటించాడు.

అలా చిత్ర తండ్రి ఉద్యోగి అయ్యాడు.

అలా ఒక శిల్పి ఉద్యోగి అయ్యాడు.

కానీ పని చేశాడా?

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=103**